భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

13, నవంబర్ 2025, గురువారం | భారత్ సమాచార్

ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించిన ఫైర్ సిబ్బంది

భారత్ సమాచార్, భద్రాద్రి జిల్లా: ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ఆపద సమయంలో ఉపయోగించే విధానంపై పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది గురువారం షాపు యజమానులకు అవగాహన కల్పించారు. పినపాక ఫైర్ స్టేషన్ ఎస్ఐ పి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్లు అనేవి అగ్నిని త్వరగా సమర్థవంతంగా ఆర్పివేయడానికి ఉపయోగించే ప్రత్యేక పరికరాలు అని తెలిపారు. ఇవి నీటి తో ఆర్పే వాటి కంటే భిన్నంగా పనిచేస్తాయని , ప్రత్యేకించి సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా దహనశీల ద్రవాలు పెట్రోల్, డీజిల్ పంపులు, ఉన్న ప్రదేశాలలో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడానికి ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి ప్రత్యక్షంగా ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ని అగ్ని సంభవించినప్పుడు ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపెట్టారు.ఈ కార్యక్రమంలో పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది,ఎల్ ఎఫ్ భాస్కర్,ఫైర్ మెన్ ఎన్ అజయ్ కుమార్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar